

మరియపురంలో మాట్లాడుతున్న వీరగోని రాజ్‌కుమార్

## 'ఓటమి భయంతోనే కాంగ్రెస్ అసత్య ప్రచారం'

గీసుగొండ, నవంబర్ 15 : పరకాలలో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ మండిపడ్డారు. బుధవారం మరియపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కాంగ్రెస్ చేరుతున్నట్లు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. పూటకో పార్టీ మారే నాయకుడిని కాదన్నారు. పరకాలలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు తెలిపారు. పరకాలలో గెలిచేది ధర్మారెడ్డి మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరకాలలో స్థానం లేదన్నారు. అసత్య ప్రచారం చేస్తున్న వారు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్‌లు బోడకుంట్ల ప్రకాశ్, అంకతి నాగేశ్వర్‌రావు, నాయకులు కట్టయ్య, రాజయ్య, లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజు, లెనిన్ పాల్గొన్నారు.

## సీఎం సభకు కొనసాగుతున్న ఏర్పాట్లు

పరకాల, నవంబర్ 15 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పరకాలకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో నిర్వహించనున్న సభను సుమారు లక్ష మంది హాజరు కానున్నందున ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. సభా స్థలికి దగ్గరలోనే హెలీప్యాడ్‌ను సిద్ధం చేస్తున్నారు. కాగా, సభకు తరలివచ్చే వాహనాలను పార్కింగ్ చేసేందుకు పశువుల సంత, దామెర చెరువు కట్ట మైదానం, వెల్లంపల్లి రోడ్డు, హనుమకొండ రోడ్డులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద స్థలాలను ఎంపిక చేసి చదును చేశారు.

## నడికూడ పోస్టాఫీస్‌లో తనిఖీ

నడికూడ, నవంబర్ 15 : మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని పరకాల ఏఎస్పీ అనంతరామ్ నాయక్ బుధవారం తనిఖీ చేశారు. పోస్టాఫీసుకి వచ్చే ఉత్తరాలు, ఉపాధి హామీ డబ్బులు, ఆసరా పింఛన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర స్కీములకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. గ్రామంలో సమావేశం నిర్వహించి ప్రజలకు వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. రూ.396తో టాటా, బజాజ్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పింఛన్లకు సంబంధించిన చిల్లర డబ్బులు కూడా లబ్ధిదారులకు అందించాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రికార్డులు పరిశీలిస్తున్న అనంతరామ్ నాయక్

## గీసుగొండలో మద్యం పట్టివేత

గీసుగొండ, నవంబర్ 15 : మండల కేంద్రంలో బుధవారం రాత్రి అక్రమంగా ఇంట్లో నిల్వ చేసిన మద్యాన్ని పట్టుకున్నట్లు సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. వరకుల ప్రశాంత్ తన ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ చేసిన విషయం తెలుసుకుని తనిఖీలు చేయగా రూ.9480 విలువ చేసే మద్యం బాటిళ్లు దొరికినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం గీసుగొండ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న సీఐ దేవేందర్

## సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల, నవంబర్ 15 : సఖీ కేంద్రం సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ కే హరిత సూచించారు. మండలంలోని వెల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

సంగెం, నవంబర్ 15 : మండలంలో కాంగ్రెస్, బీజేపీకి పెద్ద షాక్ తగిలింది. పలు గ్రామాల నుంచి ఆ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద మొత్తంలో రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. బుధవారం సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్ల ఎల్లయ్యతో పాటు 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే, మొండ్రాయి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు గూడ వీరభద్రయ్య, నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వల్లె అశోక్ బీఆర్‌ఎస్‌లో చేరారు. మేరుగు వీరేశం పాల్గొన్నారు. కాగా, పార్టీలో చేరిన వారిలో కుంటపల్లి గ్రామానికి చెందిన పుల్ల ఎల్లయ్య, చిర్ర సునీల్, పుల్ల సతీశ్, పుల్ల సంతోష్, సుదనపెల్లి ప్రశాంత్, దిలీప్, చిర్ర శ్రీనివాస్, నితిన్‌కుమార్, చిర్ర ప్రసాద్, సురేశ్, సాంబయ్య, రమేశ్, అయిలయ్య, చిర్ర బాబు, మొండ్రాయి గ్రామానికి చెందిన గూడ వీరభద్రయ్య, నల్లబెల్లి గ్రామానికి చెందిన వల్లె అశోక్ ఉన్నారు.

**నల్లబెల్లి గౌడ సంఘం మద్దతు**

నల్లబెల్లి గౌడ సంఘం సభ్యులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పూర్తి మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికే ఓటు వేసి గెలిపిస్తామని ప్రకటించారు. మద్దతు తెలిపిన సంఘం నాయకులకు ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో మేరుగు సదానందం, శ్రీనివాస్, బైరి సాంబయ్య, పూజారి కుమారస్వామి, గడ్డం రాజు, ధర్మపురి దశరథం, పూజారి అశోక్, మేరుగు అశోక్, యుగేందర్, మేరుగు సమ్మయ్య, రాజు ఉన్నారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, రైతుబంధు కన్వీనర్ కందకట్ల నరహరి, కుంటపల్లి సర్పంచ్ కావటి వెంకటయ్య, పురం శ్రీనివాస్, మేరుగు వీరేశం, కొనకటి మొగిలి పాల్గొన్నారు.



సంగెం : కుంటపల్లి కాంగ్రెస్ నాయకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**గీసుగొండ మండలంలో..**

గీసుగొండ : మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొంగర నాగరాజు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే, గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ రజిత, కార్పొరేటర్ మనోహర్, నాయకులు చంద్రమౌళి, విజయ్, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మీడియా కోఆర్డినేటర్ లెనిన్, దళిత బంధు కన్వీనర్ ప్రమోద్ పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకుడు కూరుకు చంద్రాకర్‌రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్యాల రాణీ రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పాండవుల భిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దుబాసి నవీన్ పాల్గొన్నారు.



గీసుగొండ : కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



దామెర : బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం


దామెర/పరకాల/నడికూడ/ఆత్మకూరు, నవంబర్ 15 : గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేపడుతున్నారు. మండలంలోని కోగిల్వాయి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి బుధవారం ఇంటింటా ప్రచారం చేస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. చల్లా జ్యోతి గ్రామానికి రావడంతో మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సంగనబోయిన మౌనికకిరణ్, మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య, మాజీ సర్పంచ్ బాబు, పాకాల రంగారావు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు మేకల సంపత్, జెల్ల అశోక్ బాబు, సంగనబోయిన వేణు, పున్నం నాగరాజు, వేల్పుల ప్రశాంత్, చుక్క ప్రశాంత్, జంగిలి రమేశ్ పాల్గొన్నారు. అలాగే, మండలంలో ఊరుగొండలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. గ్రామ అధ్యక్షుడు కునాటి సునీల్‌రెడ్డి, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గోగుల వీరారెడ్డి, బొల్లు సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు జక్కుల రాణి రవీందర్, మల్లాడి రాజిరెడ్డి, సిలివేరు నర్సయ్య పాల్గొన్నారు. పులుకుర్తి, ల్యాదెళ్ల, వెంకటాపురం, సింగరాజుపల్లి, దామెర, ఓగ్లాపురం, ముస్త్యాలపల్లి గ్రామాల్లో కూడా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గోవిందు అశోక్, కుక్క శ్రావణ్య, పున్నం రజిత, రజిత, కేతిపల్లి సరోజన, వడ్డేపల్లి శ్రీనివాస్, నాయకులు బత్తిని రాజయాదవ్, వేల్పుల ప్రసాద్, తాళ్లపల్లి శివగౌడ్, పచ్చిమట్ల ప్రశాంత్, చింతం రాజేశ్ పాల్గొన్నారు. పరకాల 15వ వార్డు పరిధిలో పార్టీ సీనియర్ నాయకుడు చందుపట్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నడికూడలో దురిశెట్టి రజిత, అనిత, సత్యలక్ష్మి, విజయలక్ష్మి, హిమబిందు, గ్రామ కమిటీ ఇన్‌చార్జి సుదాటి వెంకన్న, అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, కార్యదర్శి రావుల కిషన్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ప్రభాకర్ రావు, సారయ్య, రాజు, ముస్త్యాలపల్లిలో సర్పంచ్ బొట్ల సంధ్య రవి, కౌకొండలో సర్పంచ్ మేకల రమేశ్, చౌటుపర్తిలో సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కొత్త విష్ణువర్ధన్, వరికోల్‌లో సర్పంచ్ సాధు నిర్మల, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, నర్సక్కపల్లిలో సర్పంచ్ తిప్పర్తి సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ఆత్మకూరులో వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. అలాగే, పలు గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్వహించారు. పీఏసీఎస్ డైరెక్టర్ వీర్ల వెంకటరమణ, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, సర్పంచ్‌లు మాడిశెట్టి వేణుగోపాల్, సావురే కమల రాజేశ్వర్‌రావు, రంపీస మనోహర్, మచ్చిక యాదగిరి, బీరం శ్రీలత రామకృష్ణారెడ్డి, బొళ్ల నరేశ్, ఎంపీటీసీలు బొమ్మగాని భాగ్యరవి, మందపల్లి మమతా రవీందర్, నాయకులు వంగాల స్వాతి భగవాన్‌రెడ్డి, పూజారి రాముపటేల్ తదితరులు పాల్గొన్నారు.



దామెర : కోగిల్వాయిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి



ఆత్మకూరు : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



పరకాల : 15వ వార్డులో..



నడికూడ : ముస్త్యాలపల్లిలో..